మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

ఆదివారం అనుబంధం బతుకమ్మకు బదులుగా నేటి సంచికతో 2025 క్యాలెండర్‌ను ఉచితంగా అందుకోండి.

ఆదివారం SUNDAY | 29.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 184 ‖ వెల (Price) రూ.8.00

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నివాళులు అర్పించింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ఎంపీల బృందం శనివారం ఢిల్లీలో మన్మోహన్‌సింగ్ నివాసంలో ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించింది. కార్యక్రమంలో పార్లమెంటరీ పార్టీ నేత కేఆర్ సురేశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్‌రావు, వద్దిరాజు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగానికి టెండర్లు

- టెక్నికల్, ఫైనాన్స్ బిడ్లను ఆహ్వానించిన కేంద్రం
- ఫిబ్రవరి 14 తుది గడువు.. 17న బిడ్ల ఓపెన్
- రూ.7,104 కోట్లతో 161 కి.మీ. నిర్మాణం
- 4 లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే
- మొత్తం 5 ప్యాకేజీలుగా పనుల విభజన
- రెండేండ్లలో పూర్తి చేయాలని స్పష్టీకరణ
- భూసేకరణను వ్యతిరేకిస్తున్న అన్నదాతలు

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ఆర్) ఉత్తర భాగం నిర్మాణానికి జాతీయ రహదారుల శాఖ శనివారం టెండర్లను ఆహ్వానించింది. రూ.7,104.06 కోట్లతో 161.5 కిలోమీటర్ల మేర నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించాలని నిర్ణయించారు. ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) పద్ధతిలో 5 ప్యాకేజీలుగా చేపట్టనున్న ఈ పనులను రెండేండ్లలో ›11వ పేజీలో

సాహో నితీశ్

సూపర్ సెంచరీతో విజృంభణ

- మెల్‌బోర్న్ టెస్టులో తెలుగు క్రికెటర్ సత్తా
- సుందర్‌తో కలిసి రికార్డు భాగస్వామ్యం
- 8వ స్థానంలో వచ్చి శతకం బాదిన నితీశ్

ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్‌లో జరుగుతున్న టెస్టులో తెలుగు క్రికెటర్ నితీశ్‌కుమార్‌రెడ్డి మీసం మెలేశాడు. కంగారూల బౌలింగ్ ధాటికి సహచర బ్యాటర్లు విఫలమైన వేళ తన దమ్మేంటో క్రికెట్ ప్రపంచానికి చూపెడుతూ సాహసోపేత సెంచరీతో కదంతొక్కాడు. వాషింగ్టన్ సుందర్ జతగా ఆసీస్ బౌలర్లకు ఎదురొడ్డి నిలుస్తూ భారత్‌ను ఫాలోఆన్ గండం నుంచి బయటపడేశాడు. వేలాది మంది అభిమానుల సమక్షంలో సూపర్ షాట్లతో అలరిస్తూ కెరీర్‌లో తొలి సెంచరీతో తన కలను సాకారం చేసుకున్నాడు. టెయిలెండర్లతో కలిసి చారిత్రక ఇన్నింగ్స్‌తో మరుపురాని ఆటతీరుతో అందరి మన్ననలు పొందాడు. ఈ క్రమంలో సుందర్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యంతో పాటు పిన్న వయసులో ఆసీస్ గడ్డపై సెంచరీ కొట్టిన క్రికెటర్‌గా నిలిచిన నితీశ్ 'ఇక తగ్గేదేలే' అంటూ గర్జించాడు. ఈ తెలుగు క్రికెటర్ వీరోచిత సెంచరీని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో ప్రశంసించారు. భవిష్యత్తు కెప్టెన్ అని కితాబిస్తూ కుటుంబ సభ్యులను అభినందించారు. ...వివరాలు 'ఆట'లో

ఆదాయం అధోగతి

రాష్ట్ర ఖజానాకు భారీగా తగ్గిన రాబడి



- నిరుటితో పోల్చితే రూ.7వేల కోట్లు తగ్గుదల
- తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి క్షీణత
- నిరుటి కన్నా 7 శాతం తగ్గిన ఆదాయం
- కొవిడ్ కష్టకాలంలోనూ ఆదాయ వృద్ధి నమోదు

ఒక కుటుంబానికి గత సంవత్సరం వచ్చిన సంపాదన కన్నా.. ఈసారి ఎక్కువ వస్తేనే బాగుపడుతున్నట్టు లెక్క. ఇదే సూత్రం రాష్ట్రానికి, దేశానికి వర్తిస్తుంది. గతంతో పోల్చితే ఒక రాష్ట్ర ఆదాయం ఏటికేడు వృద్ధి చెందితేనే.. ఆర్థికంగా వృద్ధి చెందుతున్నట్టు లెక్క. కానీ నిరుటితో పోల్చితే ఈ ఎనిమిది నెలల్లో తెలంగాణ ఆదాయం భారీగా తగ్గిపోయింది.

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఖజనాకు కష్టకాలం మొదలయ్యింది. ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలు, చర్యలతో ఇప్పటికే అన్ని రంగాల్లో వృద్ధి నిలిచిపోగా.. ఆ ప్రభావం రాష్ట్ర ఆదాయంపై పడింది. నిరుటితో పోల్చితే రాబడి భారీగా తగ్గిపోయినట్టు స్వయంగా ప్రభుత్వమే వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఎనిమిది నెలలకు సంబంధించిన ఆదాయ, వ్యయాల వివరాలను ప్రభుత్వం కాగ్‌కు అందించింది. దీని ప్రకారం ఈ ఏడాది ఆదాయ లక్ష్యం రూ.2,21,242.23 కోట్లు కాగా.. నవంబర్ నాటికి వచ్చింది కేవలం రూ. 1,03,300.04 కోట్లు మాత్రమే. అంటే.. అంచనా వేసిన దాంట్లో 46.69 శాతం మాత్రమే ఆదాయం సమకూరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూడింట రెండొంతుల కాలం గడిచిపోయినా.. ఆదాయం సగం కూడా రాలేదన్నమాట. ఇక మిగిలింది నాలుగు నెలలు మాత్రమే. కాబట్టి ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయానికి భారీ కోత తప్పదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక కుటుంబానికి గత సంవత్సరం వచ్చిన సంపాదన కన్నా.. ఈసారి ఎక్కువ వస్తేనే బాగుపడుతున్నట్టు లెక్క. ఇదే ›11వ పేజీలో

రైతు నెత్తిన ఉపగ్రహపాటు

- సాగు చేసిన భూమికే రైతుభరోసా
- శాటిలైట్ సర్వే ఆధారంగా సాగు గుర్తింపు
- సర్వే కంపెనీలతో మంత్రి తుమ్మల భేటీ
- కంపెనీల పవర్ పాయింట్ ప్రజంటేషన్

హైదరాబాద్, డిసెంబర్ 28(నమస్తే తెలంగాణ): పంట సాగు చేసిన భూములకే పెట్టుబడి సాయం అందజేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టంచేశారు. ఈ పథకం అమలులో కచ్చితత్వం కోసం రిమోట్ సెన్సింగ్ (శాటిలైట్ సర్వే) చేస్తామని వెల్లడించారు. శనివారం ఆయన సచివాలయంలో సర్వే సంస్థలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధులు తాము చేపట్టిన ప్రాజెక్ట్‌ల వివరాలతో పాటు రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేసిన సర్వే వివరాలు, ఆయా గ్రామాలవారీగా ఇప్పటివరకు సాగు చేసిన భూముల వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. సాగుకు అనువుగా లేని భూములను కూడా చూపించారు. అనంతరం సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆయా కంపెనీలకు మంత్రి ›2వ పేజీలో

మెస్ బిల్లులేవి రేవంత్?

- ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు గడప దాటవు
- సర్కార్ తీరు చూస్తుంటే పరిపాలనపై సీఎం పట్టు కోల్పోయినట్టు తెలుస్తున్నది
- శాసనసభలో సీఎం చెప్పిన మాటలు కూడా అమలు కావడం లేదు: హరీశ్

సిద్దిపేట, డిసెంబర్ 28 : గ్రీన్ చానల్ పెట్టి రాష్ట్రంలో విద్యార్థుల మెస్ బిల్లులు రూపాయి పెండింగ్ లేకుండా ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభ సాక్షిగా చెప్పారని, కానీ.. నాలుగు నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. జీతం ఆగొచ్చు కానీ.. విద్యార్థుల మెస్ బిల్లులు మాత్రం ఆగవు అని చెప్పిన సీఎం మాట ఏమైందని ప్రశ్నించారు. శనివారం సిద్దిపేటలోని నాసర్‌పురా అర్బన్ రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూల్‌లో పవనసుత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వెట్టర్లు, దుప్పట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్లతో మాట్లాడి ఎన్నిరోజుల నుంచి మెస్ బిల్లులు, కాస్మొటిక్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ ›10వ పేజీలో

నిర్మాణ పనులు ఏడాదిగా నిలిచిపోయిన స్థితిలో వరంగల్‌లోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవనం

వరంగల్ హెల్త్‌సిటీకి బ్రేక్?

రేవంత్‌రెడ్డి సమీక్ష, ఆడిటింగ్ తర్వాత నిలిచిన నిర్మాణ పనులు

- వరంగల్‌లోని సూపర్ స్పెషాలిటీ దవాఖానపై సర్కారు నిర్లక్ష్యం
- దేశంలో నంబర్‌వన్ దవాఖానగా తీర్చిదిద్దేలా కేసీఆర్ సర్కార్ ప్లాన్
- బీఆర్ఎస్ హయాంలోనే 24 అంతస్తుల భవన నిర్మాణం పూర్తి
- మిగిలిన కొద్దిపాటి పనులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
- రోగులకు అందుబాటులోకి రాకుండా నిలిచిపోయిన దవాఖాన

- నిర్మాణానికి మొత్తం కేటాయించిన నిధులు: రూ.1,116 కోట్లు
- భవన నిర్మాణం, సర్వీసులకు నిధులు: రూ.884 కోట్లు
- వరంగల్ హెల్త్‌సిటీలో పడకల సంఖ్య: 2458
- వైద్య పరికరాలకు కేటాయించిన నిధులు: రూ.107 కోట్లు
- పనుల కోసం ప్రతిపాదించిన మొత్తం: రూ.125 కోట్లు
- హెల్త్ సిటీలో సేవలు అందించే వైద్యులు: 500మంది
- వైద్యసేవలు అందించే విభాగాలు: 35
- నర్సులు: 1000 మంది
- పారామెడికల్, ఇతర సిబ్బంది: 1000 మంది



వరంగల్‌లో అధునాతన వసతులతో 2,500 పడకలతో సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణం కోసం 2021లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే 24 అంతస్తుల నిర్మాణం పూర్తయింది. దేశంలోనే నంబర్ వన్ దవాఖానగా దీనిని తీర్చిదిద్దాలని కేసీఆర్ కలలు కన్నారు. 2023 నవంబర్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఎన్నికల షెడ్యూల్‌తో పనుల్లో జాప్యం జరిగింది. అదే ఇప్పుడు వరంగల్ ప్రజలకు శాపమైంది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గత ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చింది. మిగిలిన కొద్దిపాటి పనులను పూర్తిచేసేందుకు ఆపసోపాలు పడుతున్నది. కుంటిసాకులు చెప్పూ కాలం వెళ్లదీస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ›11

రుణమాఫీ కాలేదని రైతు ఆత్మహత్య

- బ్యాంక్‌లో 2.5 లక్షల రుణం తీసుకున్న రాజేందర్
- 4వ జాబితాలో పేరు లేకపోవడంతో మనస్తాపం

›2

ముహూర్తం

ఆదివారం, సూర్యోదయం: 6-45, సూర్యాస్తమయం: 5-51. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి తెల్లవారుజామున 4-02 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ రాత్రి 11-22 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: సాయంత్రం 4-27 నుంచి సాయంత్రం 5-50 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-21 నుంచి సాయంత్రం 5-06 వరకు. అమృతకాలం: పగలు 2-08 నుంచి పగలు 3-49 వరకు. మాస శివరాత్రి.



భూములివ్వకుంటే.. గుంజుకుంటం!

మంచిర్యాలలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు 276.09 ఎకరాల భూ సేకరణ

వేంపల్లి శివారులో ఐటీ పార్క్ ఏర్పాటు చేసే భూములు.. పట్టా భూములతో సమానంగా పరిహారం ఇవ్వాలని 'కోర్టు ఇచ్చిన తీర్పు' వార్త కథనాన్ని చూపుతున్న పోచంపాడు రైతులు

- ఎకరాకు 13.50 లక్షలిస్తం.. భూములివ్వండి
- లేదంటే వాటిని ఎలా లాక్కోవాలో మాకు తెలుసు
- మీటింగ్‌లు పెట్టి మరీ బాజాప్తా బెదిరింపులు
- ఓ ఫంక్షన్ హాల్‌లో అనధికారిక సంతకాల సేకరణ
- తతంగానికి ఎమ్మార్వో, ఆర్డీవో సైతం హాజరు
- తక్కువ ధరకే దళితుల పంట భూములు లాక్కొని పరిహారం కొట్టేసేందుకు కాంగ్రెస్ నాయకుల స్కెచ్
- దిక్కుతోచక సంతకాలు చేశామంటున్న రైతులు

మంచిర్యాల, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): 'మీ భూముల్లో ఐటీ, ఇండస్ట్రియల్ పార్క్ వస్తున్నది. ఆ భూములన్నీ గతంలో మీకు మా ప్రభుత్వం అసైన్డ్ చేసినవే.. ఎకరాకు రూ.13.50 లక్షలు ఇస్తం. ఆ భూములు ఇచ్చేయండి. మర్యాదగా ఇచ్చింది తీసుకొని భూమిలిస్తే డబ్బులు మీ అకౌంట్‌లో పడుతయి. కాదూ కూడదంటే ఆ భూములు ఎట్ల తీసుకోవాల్నో అట్ల తీసుకుంటం. అసైన్డ్ భూములను ప్రజాప్రయోజనాల కోసం తిరిగి వెనక్కి తీసుకొనే అధికారం మాకున్నది. మేమిచ్చే ధరకు ఇవ్వకుంటే ఆయింత కూడా రాకుండా పోతది' అంటూ అధికార ›2వ పేజీలో

పంచాయతీ కార్మికుల పోరుబాట

- రాష్ట్రవ్యాప్తంగా రెండోరోజూ టోకెన్ సమ్మె ›10
- సర్కారు స్పందించకుంటే జనవరి 4 తర్వాత ఏరోజైనా నిరవధిక సమ్మెకు సిద్ధమని ప్రకటన

మా టీచర్ల సమస్యలు పరిష్కరించండి.. ›10

- రాష్ట్రవ్యాప్తంగా కేజీబీవీ విద్యార్థినుల నిరసనలు
- 18 రోజులుగా చదువులు సాగడం లేదని ఆవేదన